
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 29 । సెప్టెంబర్ । 2024



సోమశిలలో 54.66 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 54.66 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ నుంచి 13,500 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. పెన్నార్ డెల్టాకు 1000, ఉత్తరకాలువకు 540, దక్షిణ కాలువకు 9 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.78,000
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.7,095
3 శాతం జీఎస్టీతో	రూ.7,308
నవర (8 గ్రా)	రూ.58,464

వాతావరణం

గరిష్టం/కనిష్టం 38.1 /27.5

జిల్లాలో శనివారం గాలిలో తేమ 66 శాతంగా నమోదైంది. ఆదివారం వాతావరణం పొడిగానే ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

హౌసింగ్ మేనేజర్‌గా మురళి



బాధ్యతలు స్వీకరించిన మురళి

నెల్లూరు (అర్బన్): జిల్లా హౌసింగ్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న టి.మురళికి పదోన్నతి కల్పించి నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మురళి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు సహోద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్



వృద్ధులను ఆటో ఎక్కిస్తున్న కానిస్టేబుల్ పెంచలయ్య

సోమశిల: అనంతసాగరం మండలం సోమశిల శివాలయం ఎదురుగా షెల్టర్‌లో కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతులను వారి బంధువులకు అప్పగించి కానిస్టేబుల్ బొడ్డు పెంచలయ్య తన మానవత్వాన్ని చాటుకున్నారు. గూడూరు మండలం విందూరుకు చెందిన బండి రమణయ్య, లక్ష్మమ్మకు పిల్లలు లేకపోవడంతో ఓ అమ్మాయిని దత్తత తీసుకుని పెళ్లి చేశారు. పెంచిన తల్లిదండ్రులు వయోభారంతో ఇబ్బందులు పడుతుంటే యోగక్షేమాలు పట్టించుకోకుండా ఆమె వారిని సోమశిలలోని శివాలయం వద్ద వదిలేసి వెళ్లింది. శనివారం అటు వైపు వెళ్లిన కానిస్టేబుల్ బొడ్డు పెంచలయ్య గమనించి వారి వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. తమకు సోమశిలలో బంధువులు ఉన్నారని చెప్పడంతో వారిని ఆటోలో తీసుకెళ్లి బంధువులకు అప్పగించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

లడ్డూపై ఆరోపణల్లో మహా కుట్ర



వెంకటేశ్వరస్వామికి పూజలు అనంతరం మీడియాతో మాట్లాడుతున్న కాకాణి, ఆదాల, చిత్రంలో ఆనం విజయకుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్ తదితరులు



వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు

- కల్తీ నెయ్యి వాడలేదని టీటీడీ ఈఓనే స్పష్టం
- చంద్రబాబు అసత్య ప్రచారంతో దెబ్బతింటున్న హిందువుల మనోభావాలు
- కూటమి నేతలందరూ కలిసి హైందవ ధర్మంపై దాడి
- సామాన్య భక్తుడిగా దర్శనానికి వెళ్తుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం
- చంద్రబాబు చేసిన పాపానికి ప్రాయశ్చిత్త పూజలు చేస్తున్నాం
- కలియుగ దైవానికి రాజకీయ రంగు పులుముతున్నారు..
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు (బారకాసు): కల్తీ నెయ్యితో తిరుమల లడ్డూ తయారు చేశారంటూ చంద్రబాబు నోటికొచ్చినట్టు చేస్తున్న ఆరోపణల్లో మహా కుట్ర దాగి ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరురూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు రాజాప్రమోద్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి కాకాణి నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు అసత్య ప్రచారంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కూటమి నేతలందరూ కలిసి హైందవ ధర్మంపై దాడి చేస్తున్నారని వివరించారు. లడ్డూలో కల్తీ నెయ్యి లేదంటూ సాక్షాత్తు టీటీడీ ఈఓ శ్యామలరావే చెబుతున్నా.. చంద్రబాబు మాత్రం పదేపదే అదే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపానికి ప్రాయశ్చిత్త పూజలు చేస్తున్నామన్నారు. సామాన్య భక్తుడిగా దర్శనానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వెళ్లనీయకుండా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ పాపాలకు చంద్రబాబు భవిష్యత్‌లో తప్పకుండా శిక్ష అనుభవిస్తారన్నారు. తండ్రిలాంటి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, తన క్షుద్ర రాజకీయం కోసం కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడానికి ప్రయత్నించడం ఇంత కంటే దారుణం మరొకటి లేదన్నారు. టీటీడీ ఈఓ శ్యామలరావు ఒకలా, పవన్‌కల్యాణ్ ఇంకోలా, లోకేశ్ మరోలా మాట్లాడితే, చంద్రబాబు రోజుకో నాలుకతో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఈఓ శ్యామలరావు, మంత్రి లోకేశ్ ఇద్దరూ కల్తీ నెయ్యి వాడలేదంటుంటే, చంద్రబాబు మాత్రం కల్తీ నెయ్యి వాడారంటూ ఎందుకు విష ప్రచారం చేస్తున్నారో ప్రజలందరూ గమనించాలన్నారు. జూన్‌లో జరిగిన నెయ్యి సరఫరా చంద్రబాబు హయాంలో జరిగింది కాబట్టి, ఈ మొత్తానికి ఆయనే బాధ్యత వహించాలన్నారు. తిరస్కరించబడిన శాంపిల్స్‌ను సాధారణంగా మైసూరులోని నేషనల్ ఫుడ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు పరీక్షల నిమిత్తం పంపడం పరిపాటి అని చెప్పారు. అందుకు భిన్నంగా గుజరాత్‌లోని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు పంపడం వెనుక దాగి ఉన్న కుట్ర బయటపడాలంటే.. నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న హిందూ మతస్తులు వెంకన్న భక్తులకు వాస్తవాలు వెలుగు చూడాలన్న, సందేహాలు నివృత్తి కావాలన్నా స్వయం ప్రతిపత్తి కలిగిన కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సంస్థల ద్వారానే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటారంటేనే చంద్రబాబుకు వెన్నులో వణుకు మొదలైందన్నారు. కల్తీ నెయ్యి వాడారంటూ అసత్య ప్రకటనలు చేసి గబ్బు పట్టడంతో, ఈ అంశాన్ని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు డిక్లరేషన్‌ను తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా అనేక సార్లు వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జగన్‌మోహన్‌రెడ్డి విషయంలో ఎన్నడూ లేని డిక్లరేషన్ విషయం ఈ రోజు ఎందుకు తీసుకొచ్చారో చంద్రబాబే చెప్పాలన్నారు.

సనాతన హిందూధర్మ, మతాలకు రాజకీయ రంగు సరికాదు : మాజీ ఎంపీ ఆదాల

ఎంతో పవిత్రమైన, ప్రపంచ వ్యాప్తంగా గొప్ప విశిష్టత సంతరించుకున్న కలియుగ దైవం శ్రీవారి లడ్డూకు రాజకీయ రంగు పూసి సనాతన హిందూ ధర్మాన్ని, మతాన్ని సీఎం చంద్రబాబు అపవిత్రం చేశారని మాజీ ఎంపీ, పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి దుయ్యబట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులెత్తేసిన చంద్రబాబు ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌తో దేవుళ్లను రాజకీయం చేయడం సరికాదన్నారు. తాను 25 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నా.. ఏ సందర్భంలోనూ దేవుళ్లను రాజకీయాలకు వాడిన దుస్థితి రాలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, సనాతన హిందూ ధర్మానికి కళంకం తెచ్చే విధంగా అసత్య ప్రచారాలు చేసిన చంద్రబాబు పాపాలను ప్రక్షాళన చేయాలని వెంకటేశ్వరస్వామిని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామిని తన స్వార్థపూరితంగా రాజకీయాలకు వాడడం చంద్రబాబు నీచమైన సంస్కృతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామి దేవస్థానం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండీ ఖలీల్‌అహ్మద్‌తో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబువి కల్తీ ఆరోపణలు

- తిరుమల లడ్డూపై సీబీఐ విచారణ జరిపించాలి
- చంద్రబాబు నీచ ప్రచారంపై ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలి
- కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: పరమ పవిత్రమైన కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి అపురూప ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడారంటూ చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లోనే కల్తీ ఉందని, హిందువు ముసుగులో చంద్రబాబు హిందుత్వంపై దాడి చేస్తున్నారని కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మండి పడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేని చంద్రబాబు సాక్షాత్తు కలియుగ దైవాన్ని రాజకీయానికి వాడుకోవడం దుర్మార్గమన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంపై చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయంతో హిందువుల మనసులు కలచి వేస్తున్నాయన్నారు. చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం కోవూరు లక్ష్మీనగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి పార్టీ నేతలు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంతో ప్రసన్న మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ తప్పుడు పేరుతో, తప్పుడు మార్గంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చెప్పిన వాగ్దానాలు ఏమి నెరవేర్చకుండా ప్రజలను డైవర్ట్ చేసి పబ్బంగడుపుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నా రని మండిపడ్డారు. ఇటువంటి నీచ ప్రచారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకోవాలని కోరారు.

సీబీఐ విచారణ అంటే ఎందుకు భయం

చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నిజమైన హిందువులైతే సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు, ఎందుకు భయపడుతున్నారని ప్రసన్న నిలదీశారు. పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేయడం కాదు.. ఒక ఉపముఖ్యమంత్రిగా ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సీబీఐ విచారణ కోరాలని ప్రసన్న డిమాండ్ చేశారు. చంద్రబాబు నీచ రాజకీయం చేస్తున్నారని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈవీఎంలతోనే సీఎం అయ్యాడని అంతా కూడా చర్చించుకుంటున్నారన్నారు. మేము జగన్ కోసం వేసిన ఓట్లు ఏమైపోయాయని ప్రజలు చర్చించుకోకుండా డైవర్ట్ చేసే దానికి ఇటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, నిరంజన్ బాబురెడ్డి, వీరి చలపతి, రాధాకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, నరసింహులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్ యాదవ్, జెడ్పీటీసీ శ్రీలత పాల్గొన్నారు

తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువాది ప్రత్యేక స్థానం

- వీఎస్‌యూ ఇన్‌చార్జి వీసీ విజయభాస్కరరావు



గుర్రం జాషువా చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి వీసీ

వెంకటాచలం: తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువాది ప్రత్యేక స్థానమని విక్రమసింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) ఇన్‌చార్జి వీసీ విజయభాస్కరరావు తెలిపారు. వీఎస్‌యూలో శనివారం గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు. జాషువా చిత్ర పటానికి ఇన్‌చార్జి వీసీ పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా రచనల ద్వారా సమాజానికి ఇచ్చిన సందేశాలు ప్రస్తుతం అనుసరణీయంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు, యువతకు గుర్రం జాషువా జీవితం ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ, ప్రసిద్ధ రచయిత డాక్టర్ టేకుమళ్ల వెంకటప్పయ్యలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వై.విజయ, తెలుగుశాఖాధిపతి డాక్టర్ ఎం.త్యాగరాజు, టి.విమల, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మూడు యూనిట్లలో విద్యుదుత్పత్తి

ముత్తుకూరు: మండలంలోని నేలటూరులో ఉన్న శ్రీదామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో మూడు యూనిట్ల నుంచి విద్యుదుత్పత్తి జరుగుతున్నట్లు ఆ ప్రాజెక్ట్ ఇంజినీర్లు శనివారం తెలిపారు. ఇందులో భాగంగా 1వ యూనిట్లో 380 మెగావాట్లు, 2వ యూనిట్లో 475 మెగావాట్లు, 3వ యూనిట్లో 575 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందని వెల్లడించారు.

టీచర్ పోస్టు ఫర్ సేల్

- జిల్లాలో 25 ఎయిడెడ్ పాఠశాలలు
- కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన 7 స్కూల్స్‌ల్లో పోస్టుల భర్తీకి జీఓ
- ఎయిడెడ్‌లో మిగులు ఉపాధ్యాయులు
- సర్దుబాటుకు అంగీకరించని యాజమాన్యాలు
- సొంతంగా భర్తీ చేసుకుంటామని చెబుతున్న వైనం
- పోస్టుకు రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల బేరం
- ఆ యాజమాన్యాలకు విద్యాశాఖ అధికారుల మద్దతు

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీ పోస్టులకు యాజమాన్యాలు బహిరంగ మార్కెట్లో బేరం పెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీకి హైకోర్టు నుంచి కొన్ని ఎయిడెడ్ పాఠశాలలు ఉత్తర్వులు తెచ్చుకున్నాయి. ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీలను మిగులు ఉపాధ్యాయులతో సర్దుబాటు చేస్తామంటే యాజమాన్యాలు అడ్డుకుంటున్నాయి. మా పాఠశాలల్లో పోస్టులను మేమే భర్తీ చేసుకుంటామని ఆయా యాజమాన్యాలు విద్యాశాఖాధికారులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన యాజమాన్యాలు కూడా వీరి బాటే పడుతున్నట్లు తెలిసింది. ఒక్కొక్క పోస్టుకు కేటగిరీని బట్టి రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆయా యాజమాన్యాలు బేరం పెట్టాయి.



జిల్లా విద్యాశాఖ కార్యాలయం

నెల్లూరు (టౌన్): జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసేందుకు ఆయా యాజమాన్యాలతో జిల్లా విద్యాశాఖాధికారులు కుమ్మక్కైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు మిగులు ఉన్నప్పటికీ వీరితో సర్దుబాటు చేయడానికి ఎయిడెడ్ యాజమాన్యాలు ససేమిరా అంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎవరికి వారు కొత్తగా ఉపాధ్యాయుల నియామకానికి సిద్ధపడుతుంటే.. విద్యాశాఖ దన్నుగా నిలుస్తోంది. జిల్లాలో అల్లూరు-2, బుచ్చిరెడ్డిపాలెం-1, గుడ్లూరు-1, కలువాయి-1, కావలి-3, కొడవలూరు-2, కోవూరు-2, నెల్లూరు-9, సీతారామపురం-1, ఉలవపాడు-2, వింజమూరు-1 లెక్కన 25 ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. అయితే నెల్లూరులోని కస్తూరిదేవి హైస్కూల్, సంతపేటలోని సెయింట్ జోసెఫ్ గరల్స్ ప్రాథమిక పాఠశాల, మూలాపేట వేద సంస్కృతి పాఠశాల, కలువాయి మండలం ఉయ్యాలపల్లిలోని ఎంఎస్‌ఓ ప్రాథమిక పాఠశాల, కావలిలోని ఎస్ఎస్‌సీ విశ్వోదయ గరల్స్ హైస్కూల్, అల్లూరులోని రామకృష్ణ జూనియర్ కళాశాల, లేగుంటపాడులోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి హైకోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకువచ్చినట్లు తెలిసింది.

జిల్లాలో 20 మంది మిగులు ఉపాధ్యాయులు

ఎయిడెడ్ పాఠశాలల విభాగంలో 20 మంది వరకు మిగులు ఉపాధ్యాయులు ఉన్నట్లు విద్యాశాఖ లెక్కలు తేల్చింది. ఈ మేరకు ఆయా పాఠశాలల్లో పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25న జీఓ విడుదల చేసింది. అందులో భాగంగా 10 మంది ఉపాధ్యాయులను కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న ఆయా ఎయిడెడ్ పాఠశాలలకు నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రక్రియను ఆయా యాజమాన్యాలు వ్యతిరేకించాయి. సంతపేటలోని సెయింట్ జోసెఫ్ ప్రాథమిక పాఠశాల యాజమాన్యం మాత్రమే సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులను అంగీకరించింది. మిగిలిన యాజమాన్యాలు తమ పాఠశాలల్లో ఖాళీలను కొత్త పోస్టులతో తామే భర్తీ చేసుకుంటామంటూ విద్యాశాఖాధికారులతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయి. పరిణామాలను గమనించిన జిల్లాలో మిగిలిన ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు కూడా సొంతంగా పోస్టుల భర్తీ చేసేందుకు కోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

పోస్టుకు రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షలు

ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టు కేటగిరీని బట్టి రూ.15 లక్షల నుంచి రూ.25 లక్షలకు బహిరంగ మార్కెట్లో బేరం పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. సెకండరీ గ్రేడ్ టీచరుకు రూ.15 లక్షలు, స్కూల్ అసిస్టెంట్‌కు రూ. 25 లక్షలు, పీఈటీకి రూ.10 లక్షలు బేరం పెట్టినట్లు తెలిసింది. అయితే ఇప్పటికే ఆయా అభ్యర్థుల నుంచి అడ్వాన్స్‌గా కొంత మొత్తాన్ని తీసుకున్నట్లు సమాచారం. కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్న ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి ఆయా యాజమాన్యాలు నోటిఫికేషన్‌ను విడుదల చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కస్తూరిదేవి స్కూల్ యాజమాన్యం 10 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆయా పాఠశాలల్లో ఆయా పోస్టుల్లో ముందుగానే ఒప్పందం చేసుకున్న అభ్యర్థులతోనే భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది.

లోపాయికారి ఒప్పందంతో..

ఆయా ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియకు ఇప్పటికే యాజమాన్యాలు విద్యాశాఖాధికారులతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారు. ఆ క్రమంలోనే పోస్టుల భర్తీ జరగనుందని తెలుస్తోంది. అత్యధిక మార్కులు, రోస్టర్ కం రిజర్వేషన్, వయస్సు అన్ని నిబంధనల ప్రకారమే ఉండే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షను కూడా నిబంధనల ప్రకారం జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. అయితే ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం యాజమాన్యాలు పరీక్ష ప్రశ్నపత్రాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పోస్టు కోసం అడ్వాన్స్ తీసుకున్న అభ్యర్థులకు ముందు రోజు రాత్రి అందజేస్తారని ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులే చెబుతున్నారు.

అంతా గోప్యం

ఎయిడెడ్ పాఠశాలల వివరాలు, ఖాళీ పోస్టులు, కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్న యాజమాన్యాల వివరాలను ఎయిడెడ్ విభాగంలోని ఏడీ, సూపరింటెండెంట్‌తో పాటు విద్యాశాఖాధికారులు అందరూ గోప్యత పాటిస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలల వివరాలపై ఏడీ విజయకుమార్‌ను సంప్రదించగా డీఈఓ ఆదేశాలు లేనిదే ఏ విషయం చెప్పమని సమాధానం ఇచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి సెలవుపై వెళ్లినట్లు చెబుతున్నారు, ఇన్‌చార్జి డీఈఓగా ఎవరికి బాధ్యతలు అప్పగించలేదు. ఇదంతా చూస్తుంటే.. ఎయిడెడ్ యాజమాన్యాలతో జరిగిన ఒప్పందం నేపథ్యంలోనే అంతా రహస్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. పోస్టుల భర్తీకి వచ్చిన అనధికార మొత్తాన్ని పాఠశాలల యాజమాన్యాల నుంచి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి, ఆ కింద స్థాయి అధికారుల వరకు పంచుకుంటారని విద్యాశాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

కి'లేడి' అరెస్ట్

నెల్లూరు (క్రైమ్): దోపిడీ కేసులో కోర్టుకు హాజరుకాకుండా నాలుగేళ్లుగా పరారీలో ఉన్న కి'లేడి'ని చిన్నబజారు పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. మూలాపేటకు చెందిన కుసుమాబాయి కొన్నేళ్ల కిందట వేణుగోపాలస్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న వృద్ధ దంపతులపై దౌర్జన్యం చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.9,24,500 విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదును దోచుకుంది. అప్పట్లో చిన్నబజారు పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అప్పటికే ఆమెపై పలు కేసులు పెండింగ్‌లో ఉండడంతో పోలీసులు సస్పెక్టెడ్ షీటు తెరిచారు. ఆ తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితురాలు తన అడ్రస్, పేరు మార్చుకుని నాలుగేళ్లుగా కోర్టుకు హాజరుకాకుండా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతోంది. దోపిడీ కేసులో కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దీంతో చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం స్టోన్‌హౌస్‌పేట వద్ద ఆమెను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామని ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. ఆమెపై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇటీవల స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఓ వ్యక్తిని పెళ్లి పేరిట మోసగించిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఉత్తరకాలువకు గండి కొట్టే యత్నం

- పరిశీలించిన అధికారులు

మర్రిపాడు: మండలంలోని ఖాన్‌సాహెబ్‌పేట వద్ద ఉత్తరకాలువకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టేందుకు శనివారం యత్నించారు. రెండు రోజుల క్రితం సోమశిల నుంచి ఉత్తర కాలువ ద్వారా రాళ్లపాడుకు మంత్రి ఆనం నీటిని విడుదల చేశారు. సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు ఇరిగేషన్ అధికారులు ఘటన ప్రాంతాన్ని పరిశీలించి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ గుండెకు ఏమైంది..?

గుండెపోటు.. ఈ పదం వింటేనే ఎంతో మందికి వణుకు పుడుతుంది. ఇది పెద్దలకే వస్తుంది.. మనకేంటనే ధీమా చాలా మంది నడివయస్కులు, యువతలో ఉండేది. అయితే మారుతున్న జీవనశైలి.. వ్యాయామం లేకపోవడం.. ధూమపానం.. ఒత్తిడితో కూడుకున్న పని వాతావరణం తదితర కారణాలతో దాదాపు అందరికీ ఈ ముప్పు ప్రస్తుతం పొంచి ఉంది. గుండె రక్తనాళాలు మూసుకుపోవడంతో హార్ట్ అటాక్‌కు గురై ఇట్టే కుప్పకూలి మృత్యువాతపడుతున్నారు. ఈ తరుణంలో హృద్రోగ సమస్యలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వరల్డ్ హార్ట్ డేను ప్రపంచ ఆరోగ్య సంస్థ సెప్టెంబర్ 29న ఏటా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో గుండె వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను వైద్య, ఆరోగ్య శాఖ, వైద్య సంస్థలు ఆదివారం నిర్వహించనున్నాయి.

జిల్లాలో పెరుగుతున్న హృద్రోగ బాధితులు

- యువతలోనూ తీవ్రమవుతున్న సమస్య
- సుమారు 3.5 లక్షల మంది వ్యాధిబారిన
- చిన్నతనం నుంచే జాగ్రత్తలు అవసరం
- వరల్డ్ హార్ట్ డే నేడు

నెల్లూరు(అర్బన్): చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వయస్సుల వారిని గుండె జబ్బు ప్రస్తుతం వేధిస్తోంది. వాతావరణ కాలుష్యం.. మారిన జీవనశైలి.. ఒత్తిడితో కూడిన పని విధానం.. సరైన నిద్రలేకపోవడం.. ధూమపానం తదితరాలు దీనికి కారణభూతమవుతున్నాయి. జిల్లాలో గుండెపోటు రోగులు ఎక్కువవుతున్నారు. హృద్రోగ సంబంధిత వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా గుండెపోటుతో క్షణంలో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇటీవలి కాలంలో 20 ఏళ్లు నిండిన వారికి సైతం గుండెపోటు వచ్చి మరణించడం కలకలం రేపుతోంది. చిన్నతనం నుంచే తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని వైద్యులు సూచిస్తున్నారు.

జిల్లాలో 3.5 లక్షల మంది హృద్రోగులు

ఐఎంఏ లెక్క మేరకు జిల్లాలో 3.5 లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. జిల్లా జనాభాలో ఇది దాదాపు 15 శాతం కావడం ఆందోళన కలిగిస్తోంది. హృద్రోగ సమస్యలతో నిత్యం వెయ్యి మంది రోగులు డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో 21 మంది నిపుణులు రోగులకు సేవలందిస్తున్నారు.

కూలిపోతున్న యువత

జిల్లాలో గతంలో వయస్సు ఎక్కువున్న వారికే గుండెపోటు వచ్చేది. అయితే ఇప్పుడు యువతలోనూ కేసులు నమోదవుతున్నాయి. హార్ట్ స్ట్రోక్‌తో ఉన్న చోటే కూలిపోతున్నారు. వింజమూరులో ఏడాదిన్నర క్రితం హైస్కూల్ విద్యార్థికి పాఠశాలలోనే గుండెపోటు వచ్చింది. సీతారామపురం మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సైతం గుండెపోటుతో ఇటీవల మరణించారు.



ఆధునిక జీవన విధానమే కారణం

గుండె వ్యాధులకు ప్రధాన కారణం ఆధునిక జీవన విధానమే. తగిన శారీరక శ్రమలేకపోవడం.. జంక్ ఫుడ్స్.. తగిన విశ్రాంతి తీసుకోకపోవడం.. నిద్రలేమి.. అతిగా ఆయిల్ ఫుడ్ తీసుకోవడం.. ఊబకాయం.. మధుమేహం నియంత్రణలో లేకపోవడం.. తదితరాలు దీనికి కారణమవుతున్నాయి. పర్యావరణం కాలుష్యం, ధూమపానం కూడా ఓ కారణమవుతోంది.

గోల్డెన్ అవర్ కీలకం

ఛాతిలో నొప్పి వస్తే ఒక్కోసారి గ్యాస్ట్రిక్ ట్రబుల్ వల్ల వచ్చిందా.. లేదా గుండెపోటాననేది గుర్తించడం కష్టం. వీపు ప్రాంతం నుంచి భుజం మీదుగా ఛాతిలో నొప్పి వచ్చినప్పుడు.. చెమటలు పట్టి శరీరం చల్లగా అయిపోతున్నట్లు ఉంటే దాన్ని గుండెపోటుగా భావించాలి. ఇలా నొప్పి వచ్చినప్పుడు మొదటి గంటలో వైద్యం అందిస్తే రోగి తక్షణమే కోలుకుంటారు. దీన్నే గోల్డెన్ అవర్ అంటారు. అయితే మొదటి గంటలో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపు యాస్ప్రిన్ మాత్రలతో కూడిన మూడు మాత్రల కిట్‌ను నమిలి మింగాలి. ఇలా చేస్తే గుండె జబ్బు సగం తగ్గిపోతుంది. ఒక వేళ గుండెనొప్పి కాకపోయినా యాస్ప్రిన్ మాత్ర వేసుకున్నా, నష్టం జరగదు. ఆస్పత్రికి వెళ్లాక పరీక్షలు చేసి చికిత్స ద్వారా ప్రాణాప్రాయాన్ని నివారించొచ్చు.

తగిన జాగ్రత్తలతో గుండె జబ్బులు దూరం



గతానికి భిన్నంగా యువతలోనూ గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోకూడదు. జంక్‌ఫుడ్స్, ధూమపానానికి దూరంగా ఉండాలి. రోజూ కనీసం 45 నిమిషాలు నడవాలి. 30 ఏళ్లు నిండిన వారు ఏడాదికోసారైనా కొలెస్ట్రాల్ లాంటి పరీక్షలు చేయించుకోవాలి. బీపీ, షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలి.

– శ్రీనివాసరాజు, గుండె వ్యాధుల స్పెషలిస్ట్, కిమ్స్ హాస్పిటల్

అవగాహన పెంచుకోవాలి



గుండె జబ్బులపై ప్రజలు అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలి. వ్యాయామాన్ని తరచూ చేయాలి. తాజా కూరగాయలు, పండ్లు ఆహారంలో ఉండాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. ఛాతిలో మంట, నొప్పి లాంటి సమస్యలుంటే దగ్గర్లోని డాక్టర్‌ను సంప్రదించాలి. ఊబకాయం రాకుండా చూసుకోవాలి. కనీసం ఏడు గంటలైనా నిద్రపోవాలి.

– కులారి నాగేంద్రప్రసాద్, హార్ట్ స్పెషలిస్ట్, ఎనెల్ హాస్పిటల్ డైరెక్టర్

యథేచ్ఛగా తుమ్మచెట్ల నరికివేత

- పంచాయతీ అనుమతి లేకుండానే విక్రయం
- బరితెగించి సొమ్ము చేసుకున్న టీడీపీ నేతలు

కలిగిరి: ఎలాంటి అనుమతుల్లేకుండా చిన్న అన్నలూరులోని చెరువులో తుమ్మ చెట్లను నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ నేతలు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. కలపను కొనుగోలు చేసిన వ్యాపారులు కూలీలు, యంత్రాల సాయంతో చెరువులోని తుమ్మచెట్లను నరకడాన్ని శనివారం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాగి కుమారి భర్త ప్రసాద్‌తో పాటు కొందరు రైతులు తుమ్మచెట్లను కొడుతున్న కూలీలను ప్రశ్నించి పనులను నిలిపేయించారు. వారు వెళ్లాక మరోసారి ప్రక్రియను సాగించారు. ఈ విషయాన్ని ఇరిగేషన్, పంచాయతీ అధికారుల దృష్టికి ప్రసాద్ తీసుకెళ్లినా, ప్రయోజనం లభించలేదు. చెరువులో లక్షల విలువజేసే కంప, తుమ్మచెట్లను ఇలా నిబంధనలకు విరుద్ధంగా విక్రయించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ శ్రీనాథ్‌రెడ్డిని సంప్రదించగా, చెరువులో తుమ్మ చెట్లను అక్రమంగా నరుకుతున్నారనే అంశం తమ దృష్టికి వచ్చిందని, వెంటనే నిలిపేయిస్తామని చెప్పారు.



తుమ్మ చెట్లను కొడుతున్న కూలీలు

ఎలాంటి అనుమతుల్లేవు

చెరువులో కంప, తుమ్మ చెట్ల విక్రయానికి సంబంధించి ఎలాంటి అనుమతుల్లేవు. పంచాయతీకి కనీసం సమాచారాన్ని ఇవ్వలేదు. నిబంధనలకు విరుద్ధంగా చెరువులో కలపను నరకడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

– రాగి కుమారి, సర్పంచ్, చిన్న అన్నలూరు

కాకాణిని కలిసిన ఆదాల




నెల్లూరు(వీఆర్సీసెంటర్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శనివారం అభినందించారు. జిల్లా రాజకీయ పరిస్థితులపై వీరు చర్చించారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్, నేతలు స్వర్ణా వెంకయ్య, పేర్నేటి కోటేశ్వరరెడ్డి, హరిబాబు యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, అలీం, అల్లాబక్షు, శ్రీధర్‌బాబు, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

- కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు రూరల్ నేతలు సత్కరించారు. ఇక్బాల్, అల్లాబక్షు, బెల్లంకొండ వెంకన్న, లక్ష్మీనరసింహరావు, లక్ష్మణ్‌రెడ్డి, అలీ, వైవీ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ కృష్ణకాంత్



సూచనలు చేస్తున్న కృష్ణకాంత్

జలదంకి: బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ కృష్ణకాంత్ సూచించారు. జలదంకి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా శనివారం తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. పట్టుబడిన వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయాలని సూచించారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరావు, కలిగిరి సీఐ వెంకటనారాయణ, ఎస్సై లతీఫున్నీసా తదితరులు పాల్గొన్నారు.

కసుమూరులో నేటి నుంచి గంధోత్సవం



చందన్ మహల్



కసుమూరులోని మస్తాన్‌వలీ దర్గా

వెంకటాచలం: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే కసుమూరు మస్తాన్‌వలీ దర్గా 247వ గంధ మహోత్సవాలను ఆదివారం నుంచి నిర్వహించనున్నారు. మహోత్సవాలకు దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు హాజరుకానున్నారు. మహోత్సవాలను ఆదివారం రాత్రి 12 గంటలకు ప్రారంభించనున్నారు. దర్గాకు కిలోమీటర్ దూరంలోని చందన్ మహల్ నుంచి గంధాన్ని గుర్రంపై ఊరేగింపుగా సోమవారం ఉదయం ఆరు గంటలకు తీసుకురానున్నారు. కడప పీఠాధిపతి ఆరిఫుల్లా చదివింపులు చేసి గంధ లేపనం అనంతరం భక్తులకు పంపిణీ చేయనున్నారు. తహలీల్ ఫాతేహాను మంగళవారం నిర్వహించనున్నారు.

ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ

గంధ మహోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు హాజరుకానుండటంతో ఏర్పాట్లపై వక్ఫ్ బోర్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.


ఏర్పాట్లు చేస్తున్నాం

కసుమూరు మస్తాన్‌వలీ దర్గా గంధ మహోత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరుకానున్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం.

– ఖుదావన్, వక్ఫ్ బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్

గంధ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- గంధం తెచ్చేది ఫయాజ్ అహ్మదే
- వక్ఫ్‌బోర్డు దర్గా ఈఓ హుస్సేన్



మాట్లాడుతున్న హుస్సేన్

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండల కేంద్రంలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా 251 గంధ మహోత్సవానికి గంధాన్ని తీసుకొచ్చేది ఫయాజ్ అహ్మదేనని వక్ఫ్‌బోర్డు దర్గా ఈఓ హుస్సేన్ తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆర్డర్ కాపీని శనివారం ఆయనకు అందించామని చెప్పారు. ఫయాజ్ ఇంటి వద్ద గల మహల్ నుంచి దర్గాకు గంధం బయల్దేరనుందని వివరించారు. గంధ మహోత్సవ కార్యక్రమాలు, చదివింపు కార్యక్రమాలను సజ్జదా హఫీజ్ పాషా నిర్వహించనున్నారని వివరించారు. ఇప్పటికే భక్తులకు అన్ని వసతులను కల్పించామని, ఉచితంగా భోజనంతో పాటు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని వివరించారు. దర్గా లోపల ప్రభుత్వ, ప్రైవేట్ రూముల్లో దాదాపు 25 వేల మంది భక్తులు ఉండేందుకు వసతులున్నాయని, దొరసానమ్మ తోటలో సైతం షామియానాలను ఏర్పాటు చేశామని చెప్పారు. గంధ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం మసీదుల్లో సైతం గేట్లను తెరిచి ఉంచామని, అక్కడా సేదతీరొచ్చన్నారు.

200 మందితో బందోబస్తు

గంధ మహోత్సవానికి దాదాపు 200 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశామని ఎస్సై సైదులు తెలిపారు. ఆత్మకూరు డీఎస్పీ నేతృత్వంలో ఐదుగురు సీఐలు, 16 మంది ఎస్సైలు, 30 మంది మహిళా కానిస్టేబుళ్లు బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారని వివరించారు. నిర్ణీత స్థలాల్లోనే వాహనాలను నిలపాలని కోరారు.

ఏఎస్సైలకు పోస్టింగ్

నెల్లూరు(క్రైమ్): హెడ్ కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్సైలుగా పదోన్నతి పొంది జిల్లా వీఆర్‌లో ఉన్న 17 మందికి పోస్టింగ్‌లు కల్పిస్తూ ఎస్పీ కృష్ణకాంత్ ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. విధుల్లో వెంటనే చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

- ఏఎస్‌పేటకు భాస్కర్‌రెడ్డి, చిన్నబజార్‌కు రియాజ్ అహ్మద్, సౌత్ ట్రాఫిక్‌కు వరప్రసాద్, నవాబుపేట (అటాచ్డ్ టూ ఏహెచ్‌టీయూ)కు శ్రీహరిబాబు, మనుబోలుకు జిలానీ, కావలి – 2 టౌన్‌కు మాల్యాద్రి, వేదాయపాళేనికి మునిరావు, గుడ్లూరుకు రాజగోపాల్, ఇందుకూరుపేటకు వెంకటేశ్వర్లు, నవాబుపేటకు లక్ష్మీనరసయ్య, సౌత్ ట్రాఫిక్‌కు ఉమామహేశ్వరరావు, వేదాయపాళేనికి మాధవరావు, విడవలూరుకు కరిముల్లా, నెల్లూరు రూరల్‌కు సురేంద్రబాబు, నవాబుపేటకు శ్రీధర్‌రావు, వెంకటాచలానికి మునికృష్ణ, కోవూరుకు శ్రీనివాసులు నియమితులయ్యారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



మనుబోలు: వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మనుబోలు మండల పరిధిలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గల బస్టాప్‌లో శనివారం చోటుచేసుకుంది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రాకేష్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు 30 నుంచి 35 ఏళ్లలోపు ఉండొచ్చని భావిస్తున్నారు. శరీరంపై ఎలాంటి గాయాల్లేవు. లైట్ బ్లూ కలర్ షర్ట్, సిమెంట్ కలర్ ప్యాంట్‌ను ధరించి ఉన్నారు. వివరాలు తెలియరాలేదు. మృతదేహాన్ని గూడూరులోని మార్చురీలో భద్రపర్చారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని ఎస్సై కోరారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 134
లేయర్ (లైవ్)	: 115
బ్రాయిలర్ చికెన్	: 240
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 264
లేయర్ చికెన్	: 195



పొదలకూరు నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.90
సన్నవి : రూ.50
పండ్లు : రూ.35



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/lateral entry. 9381287629 [T-2310]

■ BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, , M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT అక్టోబర్ 3వ తేది చివరి తేది: 9030030125. [T-2312]

REAL ESTATE

■ నారాయణ హాస్పిటల్ దగ్గర 2BHK, పార్థసారథి ప్లాట్-17, జనచైతన్య ప్లాట్-10A, గుండ్లపాళెంలో రోడ్ బిట్, సత్యంజీ A-బ్లాక్‌లో-50, మోడరన్ లేఅవుట్‌లో ప్లాట్-20A. సంప్ర: 9866410052. [N-1249394]

■ స్థలాలు, పొలాలు, ఇళ్లు ఎలాంటి ప్రాపర్టీస్ అయినా కొనదలచిన వారు సంప్రదించండి. Star Properties, Nellore. Contact: 90140 03006, 91602 00300. [NA-2895]

■ స్పాట్ క్యాష్‌తో కసుమర్తిపాడు, వడారుపల్లి, కొండాయపాలెం, కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు, వేదాయపాళెం పరిసర ప్రాంతాలలోని అన్ని లేఅవుట్ల నందు ప్లాట్లు కొనబడును. 98494 89529. [NA-6610]

FLAT FOR SALE

■ వడారుపల్లి, రత్నగిరి లేఅవుట్ 33 ft wide Road, సాగర్ ఎలైట్ నందు 3 BHK తూర్పు ఫేసింగ్ Flats, Ready to Occupy. Contact: 9440089240, 9490938903, 9985398901. [N-1253759]

■ ముత్తుకూరురోడ్డు, సిల్వర్‌హోక్స్ స్కూల్ సమీపంలో ZenexVision కాలేజీ, శ్రీచైతన్య ఇంటర్‌నేషనల్ స్కూల్ దగ్గర 2BHK New Flats అమ్మకమునకు కలదు. సంప్ర: 99890 60890, 76808 34505. [NA-23752]

■ నెల్లూరు – ముత్తుకూరు రోడ్డు పార్థసారథి నగర్ లో తూర్పు ఫేసింగ్, ఫుల్ వుడ్ వర్క్ గల 2 BHK ఫ్లాట్ (1100 sft) అన్ని వసతులతో అమ్మబడును. సెల్ : 91002 95397 [NA-23783]

■ బాలాజీనగర్ పుట్టబీధిలో సత్యనారాయణ టవర్స్ నందు 1572 sft గల 3 BHK ఫ్లాట్ అమ్మబడును. నో మీడియేటర్స్. Only Direct Parties. సెల్ : 62816 08824. [NA-23784]

■ నెల్లూరు, బి.వి.నగర్, సంఘమిత్ర స్కూలు ఎదురుగా, ఆధునిక వసతులతో NUDA మరియు AP RERA నిబంధనలను అనుసరించి గృహ ప్రవేశములకు సిద్ధముగా ఉన్న Sanghamitra Homes Apartment నందు 2BHK Flats అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 99593 90066, 92472 56585, 94933 09777. [NA-23719]

LAND FOR SALE

■ 5100 చ॥గ॥ ఓపెన్ కమర్షియల్ సైట్ చెన్నై to కోల్‌కత్తా NH-16కు అనుకొని తూర్పు-దక్షిణం కార్నర్ బిట్ చిలకలూరి పేటకు (టు - గుంటూరు) 6 kms దూరంలో నెలకు 1,30,000/- అద్దె వచ్చును) క్లియర్ టైటిల్ అమ్మకమునకు కలదు. చ॥గ॥ 21,000/- ✆ 93464 31345, 89769 47945 [B-271]

PLOT FOR SALE

■ నెల్లూరు రామలింగాపురంలోని శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్ ప్రక్కన 79 అంకణముల ఉత్తరం, దక్షిణం రోడ్ ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9014124919. [NA-6606]

■ నెల్లూరు, అయ్యప్పగుడి దగ్గర ఆటోనగర్ వెనుక మనుమసిద్ధినగర్‌లో గవర్నమెంట్ DTP లేఅవుట్‌లో 66అంకణముల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి : 92464 34567. [NA-11125]

■ నెల్లూరు మాగుంట లే అవుట్‌లో 43 3/4 అం॥ ప్లాటు, 55 అంకణాల ప్లాటు అమ్మకమునకు కలవు. సంప్రదించండి: 9985713242. [NA-2721]

■ నెల్లూరుకుదగ్గరలో నరుకూరుసెంటర్‌లో DTCP ప్లాట్స్ అంకణం 80వేలు, NUDA Approved ప్లాట్స్80వేలకేఅమ్మబడును.బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 62814 11178, 91214 52347. [NA-6616]

■ నెల్లూరు, కాకుపల్లి నందు 18ఎకరాలు NUDA& RERAగేటెడ్ కమ్యూనిటీ విల్లాప్లాట్స్ అమ్మబడును. అం॥ 1,19,000/-నుండి.70%లోన్ సౌకర్యంతో. సంప్రదించండి: 99419 13783, 85006 62666. [NA-11121]

ప్రకటన గోరంత స్పందన కొండంత

LEASE

ఆఫీసు/షోరూమ్/రెస్టారెంట్ కి గాని లీజుకి కలదు.
GPR కళ్యాణ మండపం ప్రక్కన, మినీ బైపాస్ రోడ్డు, నెల్లూరు.
90105 59955
99481 56655

■ మహావీర రియల్ ఎస్టేట్ గోలగమూడి సెంటర్ దగ్గర నెం.997, 22 1/2 అంకణముల కమర్షియల్ ప్లాట్అమ్మబడును.వివరములకు సంప్రదించండి: 8099666212. [NA-11127]

■ పొదలకూరురోడ్డు తెలుగు గంగ ఆఫీస్ ఎదురు DTCP అప్రూవ్ 60 అడుగుల రోడ్డు, తూర్పుఫేస్ ఇళ్ళ మధ్య 42అం॥ లేదా విడిగా 14అం॥ ప్లాట్ అంకణం రేటు:1,89,000/-.NCP :81868 80088. [NA-23720]

LEASE / RENT

■ గోడౌన్ లీజుకు కలదు: హరనాథపురం NH-5 దగ్గరలో 7200 Sqft 4 డోర్లతో ఏ రకమైన వస్తువులు భద్రపరచుటకు బాడుగకు కలదు. సెల్ : 98489 20567, 94909 59859. [NA-23710]

TO-LET

■ 3BHK East / North Face Apartment Flat requires to Purchase / Rent in Nellore Town / Surrounding Areas Contact No : 94405 83423. [NA-688]

■ Doctor Consultation Rooms / Office Rooms Available at Mogarala complex, Pogathota, Near Sunday Market, NLR. Contact : 79959 57489. [NA-14]

■ 1BHK, 2BHK లు ఫ్యామిలీకి, స్టూడెంట్స్‌కి ఆఫీసులకు, గోడౌన్స్‌కు బాడుగకు ఇవ్వబడును. ACనగర్, ఆపిల్ కేఫ్ దగ్గర. వివరములకు సంప్రదించండి: 78422 74977. [N-1253762]

■ నెల్లూరు అయ్యప్పగుడి దగ్గర GNT రోడ్ వెస్ట్ ఫేసింగ్‌లో వందన గ్రాండ్ హోటల్ ఎదురుగా G+2 బిల్డింగ్ (Each Floor : 1000Sft. Total 3000Sft)బాడుగకుఇవ్వబడును.9951379794 [NA-737]

■ వేదాయపాళెంలో రైల్వేస్టేషన్ దగ్గర తూర్పు వాకిలి, 1000Sft కట్టబడిన సెమీ ఇండిపెండెంట్ 2BHK ఫ్లాట్ (గ్రౌండ్‌ఫ్లోర్, లిఫ్ట్, CC కెమెరాలతో అద్దెకు కలదు. అద్దె:8500+మెయింటెనెన్స్ 800. 94444 43590. [NA-23758]

■ గోడౌన్‌లకు – నెల్లూరు హైవేకు దగ్గరలో చింతారెడ్డిపాళెం మరియు కనుపర్తిపాడు దగ్గర మీకు కావలసిన విధంగా గోడౌన్ కట్టించి / ఖాళీ స్థలము బాడుగకు ఇవ్వబడును. 8985583309. [NA-677]

■ నెల్లూరు టౌన్ రామలింగాపురంలో సింగిల్ బెడ్ రూమ్ పోర్షన్లు బాడుగకు కలవు. సంప్ర: 7671000100/ 7672000200 [HA-679]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి: 2347011. [NA-5426]

BUSINESS OFFER

■ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతి నెలా ఆదాయం కావాలా? మీ దుకాణంకి ప్రచార ప్రకటనలు జోడి చేసి ప్రతి నెలా 7000/- ఇస్తాము. Contact Numbers: 9948000374, 9948000373 [H-1241126]

FOR SALE

■ Running Manufacturing Business (Plastic Tanks) for Sale with Monthly Profit of 5 Lakh with complete Machinery, Manpower and Marketing Network. Sale value Rs 2 Crore. Site / Shed for Lease only. Whatsapp Naveen @ 8019742177. [T-418]

GOLD FINANCE

■ బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్: 98851 82772, 62813 46878. [N-1253599]

డాక్యుమెంట్ పోయినది

సూతరాజు సంపూర్ణమ్మ W/o. బలరామిరెడ్డి, శ్రీకొలను, A.S. పేట మండలం కు సంబంధించిన 1).సెటిల్‌మెంట్ డాక్యుమెంట్ No-332 /2003, సర్వే నెం-330, 2). సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం - 825 / 2001 లు 25/9/2024 వ తేదిన అనుమసముద్రంపేట నుండి శ్రీకొలనుకు ఆటోలో వెళ్ళుచున్నప్పుడు డాక్యుమెంటు పోయినది. ఎవరికైన దొరికిన తెలుపగలరు.
సెల్: 9177242100

WANTED

■ Wanted Teachers to Teach Maths 8 to 10 Classes. Attractive Salary. Contact : 89858 50824, 86392 65235, 84998 16075. [NA-11126]

■ Wanted B.Tech, Diploma (Mech, EEE, ECE) Female Candidates for Telecalling in Engineering Firm. Contact: 91500 61325. [NA-6615]

■ AppleBerry EMH School (near YSR Nagar, Kothur, Nellore) Requires Maths, Social, Science & EVS Teaching Staff upto 7th Class. Ph: 92464 21791, 9866231791. [NA-6613]

■ Wanted Experienced Female Tele Caller work from home for Loans Sal + Incentives. Contact Cell: 90301 00111. [T-2313]

■ AIMS Hosp, Nellore Requires Pharmacy Manager (30K) / B.Pharm Pharmacists (15K & above). Salary as per credentials & Experience. Walk in Interview. Contact- CEO : 94405 83423. [NA-680]

■ WE ARE HIRING! Immediate Joining Nellore Reputed Jewellery Showroom JAIN GOLD. Hardworking candidates with at least 2 to 3 yrs Exp & Must Computer Knowledge in the jewellery field. Sales Executives M/F, Cashier -F, WaterBoy. Attractive Salary. Walk-in- Interview 10.00a.m to 12.00Noon. Contact - 81250 00171. [NA-4057]

■ ఇద్దరు మనుషులు ఉన్న ఇంటిలో పని చేయుటకు హౌస్ కీపింగ్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99895 45554, 99895 03337. [N-1253718]

■ లోన్ కంపెనీ నందు పని చేయుటకు డిగ్రీ చదివి అనుభవం కలిగిన Female టెలికాలర్స్ కావలెను. సెల్ : 91500 11538. [NA-6614]

■ నెల్లూరులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు ఆఫీస్ వర్కర్, ఆఫీస్ కార్ డ్రైవర్ కావలెను. సంప్రదించండి: 9703227878. [NA-6618]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (పు/స్త్రీ) కావలెను.నెలకు పదివేలు నుండి లక్ష రుపాయలు సంపాదించే సువర్ణవకాశం. 72072 66366. [NA-6617]

■ డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగము ఇవ్వబడును. హైదరాబాద్‌లో mim. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే. Ph: 9989374446 [HA-98600]

■ CSR ఎంటర్ ప్రైజస్, కాకుపల్లి నందు స్టీల్ సిమెంట్, పెయింట్స్, UPVC విండోస్, ఇండస్ట్రీ నందు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి: 91219 73197, 97012 58117. [N-1253761]

■ యాడ్ ఏజెన్సీ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (Part / Full), Photoshop Designer (M/F) కావలెను. సెల్ : 91602 00300, 80966 95449. [NA-2898]

■ మా ఆఫీసులో టెలికాలర్‌గా పని చేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. విద్యార్హత 10th నుంచి డిగ్రీ. మీ రెస్యూమ్‌ను వాట్సాప్ ద్వారా పంపగలరు. వాట్సాప్ నెంబర్ : 96766 56737. [NA-740]

■ మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు కావలెను. అర్హత:10th or Inter. జీతం: 8500 రూపాయలు. వివరములకు సంప్రదించండి: 95059 90009. [NA-6595]

■ నెల్లూరులోని మా కంపెనీలో పని చేయుటకు వంట మనిషి, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వివరములకు సంప్రదించండి: 88971 26529. [NA-11116]

■ బాయ్స్‌హెల్పర్స్,సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్, అకౌంట్ సెక్షన్‌కు లేడీస్ కావలెను. టైలర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 93926 95940, 93986 44232. [NA-23759]

■ శ్రీమంతుల ఇళ్ళలో పెద్దవారిని, పిల్లలను పేషెంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ & ANM,GNMకావలెను. జీ:15k-18k భోజనము రూము ఉచితం.9154802910, 9154802913, 14 [G-786033]

CHANGE OF NAME

I, VEERADIMMU BHASKAR (Old Name), S/o.VEERADIMMU VENKATA SUBBAIAH (Late), Resident of D.No.28-254, P.C. Naidu Nagar, Mypadu Road, Nellore - 524002, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as VEERADIMMU BHASKAR REDDY (New Name) S/o.VEERADIMMU VENKATA SUBBAIAH (Late).

■ SBI నందు కాంట్రాక్టు పద్ధతిలో పని చేయుటకు Attenders & BRE లు కావలెను. అన్ని రకాల ప్రభుత్వ Outsourcing/Contract ఉద్యోగాలకు సెల్: 8186060777, KCS [T-2309]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీ: 18k. ఫోన్: 9640258899, 9640468899 [H-796281]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, లేడి సూపర్‌వైజర్స్ భార్యభర్తలు కావలెను.Ph: 9391036931, 9246585901 [HA-14711]

■ హైదరాబాద్‌లో ప్రముఖ యూనివర్సిటీలో 200 మంది (Ex-Army) సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (జీతం:8Hrs. 19,500/- & 12 Hrs. 28,200/-, 4సెలవులు + ఉచిత వసతి).ఫోన్: 9959433789 [H-804876]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP& డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.9182260297 [HA-98612]

■ నెల్లూరు పొదలకూరు మండలం నందు గల కిసాన్ క్రాఫ్ట్ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్ (హెవీలైసెన్స్),మగ వంటమనిషి మరియు క్యాంటీన్‌లో పాత్రలు కడగడానికి & హౌస్ కీపింగ్ కొరకు మగ వారు కావలెను. సంప్ర: 89781 38062. [N-1253757]

■ నెల్లూరు టౌన్ లక్ష్మీపురంలోని ఇంటి నందు ఇంటి పనులు & చిన్న పిల్లలను చూసుకొనుటకు 25 నుండి 35 సం॥ల ఆడమనిషి (పెండ్లి అయిన) కావలెను.ఉచిత వసతి,మంచి జీతం ఇవ్వబడును. (6నెలలు మాత్రమే). సంప్ర: 99636 44455. [NA-743]

■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. నెల్లూరు జిల్లాలో పని చేయుటకు MBA/డిగ్రీ అర్హత కల్గిన 29సం॥లోపు గల యువకులు కావలెను. జీతం: 17000+ ఇన్సెంటివ్ +టూ వీలర్ మస్ట్. Ph:9676909605. datta.praveen@shriramfinance.me. [NA-999]

■ వేర్ హౌస్‌కు సిబ్బంది కావలెను. నెల్లూరులోని ప్రముఖ షాపింగ్‌మాల్ వేర్ హౌస్‌లో పని చేసేందుకు ఆయా రంగాలలో అనుభవం కల సిబ్బంది / యువతి యువకులు కావలెను.అకౌంట్స్H.R,సిస్టమ్ ఆపరేటర్స్(సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, బయోమెట్రిక్, బార్‌కోడ్), గోడౌన్ ఇన్‌ఛార్జ్, మేస్త్రీలు, సెక్యూరిటీ గార్డ్స్, బార్‌కోడ్ స్టిక్కరింగ్, ఎలక్ట్రీషియన్స్. ఆసక్తి కల వారు తే 2-10-2024 బుధవారం ఉ.10గం॥ నుంచి సా॥6గం॥ లోగా తమ పూర్తి బయోడేటా తో నేరుగా క్రింది అడ్రసుకు హాజరు కాగలరు. పూజిత గ్రాండ్ హోటల్, జొన్నల గడ్డవారివీధి, OLD రాధా థియేటర్, ట్రంకురోడ్, నెల్లూరు 9100298885 . [NA-2717]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.